



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
ఫిబ్రవరి 5, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## మిత్ర ద్రోహి' కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావ్ అన్న రాహుల్ గాంధీ.

- మీరే దేశద్రోహులంటూ కేంద్రమంత్రి కౌంటర్
- పార్లమెంటు ఆవరణలో నిరసన తెలుపుతున్న సమయంలో అనూహ్య ఘటన
- ద్రోహి నడుచుకుంటూ వెలుతున్నాడని రాహుల్ గాంధీ వ్యాఖ్య
- మీరు దేశానికి ద్రోహం చేశారంటూ కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు కౌంటర్
- రాహుల్ గాంధీతో కరచాలనానికి నిరాకరణ



2లో

## ప్రభుత్వాలు శాశ్వతం కాదు...

- రాజ్యసభలో తొలిసారి ప్రసంగించిన నటుడు, ఎంపీ కమల్ హాసన్
- సినిమా ద్వారానే తాను పార్లమెంటుకు వచ్చానని వెల్లడి
- ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం అశాశ్వతమని వ్యాఖ్య
- ద్రావిడ నేతలు పెరియార్, అన్నాదురైలను గుర్తు చేసుకున్న కమల్
- ప్రగతిశీల ప్రజాస్వామ్యంతో యువత ఎదగాలని పిలుపు



## మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా వెనుకబడిన వర్గాలు...

- వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంట్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశం
- ఆదరణ-3 ద్వారా కులవృత్తులకు ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- రూ.60 కోట్ల సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం
- బీసీ హాస్టళ్లలో మార్చిలోగా ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు నిర్ణయం
- 6 జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్

వెనుకబడిన వర్గాలను (బీసీ) కేవలం సంక్షేమ లబ్ధిదారులుగా పరిమితం చేయకుండా, వారిని సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా (మైక్రో ఎంట్రప్రెన్యూర్లు), ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ



2లో



## న్యాయం ఏడుస్తోంది: సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ

- ఈసీపై సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ పిటిషన్
- తన పిటిషన్ పై తానే వాదనలు వినిపించిన మమత
- ఈసీపై తీవ్ర విమర్శలు గుప్పించిన మమత



## తెలంగాణలో సనాతన ధర్మంపై జరిగే దాడులను సహించేది లేదు

- ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని ఆరోపణ
- హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే నోరు మెదపడం లేదని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని విమర్శలు

రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరిగే దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. మహబూబ్ నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన 'విజయ సంకల్ప్' సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ ఆరాటపడుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపడం లేదని, ఆలయాల భూములు ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.







# బిఆర్ఎస్ అభ్యర్థి గుమ్మల సరిత మల్లేశం కు ప్రజల బ్రహ్మరథం!

### గడప గడపకు ఆశీర్వదిస్తున్న 28వ వార్డు మహిళలు

### గుమ్మల సరిత మల్లేశం గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన గుమ్మల సరిత మల్లేశం గెలుపుకై గడప గడప ప్రచారంలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని వార్డు ప్రజలు హామీ ఇస్తున్నారు, ప్రచారంలో యువత పాల్గొని భువనగిరి మున్సిపాలిటీలో 28వ వార్డులో భారీ మెజార్టీని అందిస్తామని యువత తెలిపారు. గుమ్మల సరిత మల్లేశం గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, గుమ్మల సరిత మల్లేశం మాట్లాడుతూ తనకు కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించి మన వార్డు అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ప్రచారంలో కాలనీ వాసులతో తమ ఆలోచనలను పంచుకున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంక్షేమ ఫలాలు అర్హులైన పేద ప్రజలకు అందిస్తానన్నారు. కాలనీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు

# కల్లెట్ల చంద్రకళ గెలుపే లక్ష్యంగా 1వ వార్డులో ఇంటింటి ప్రచారం!

### కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధిలో ముందుకు సాగుతా.!

### ఆశీర్వదించండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తా-- కల్లెట్ల చంద్రకళ మారయ్య సగర





చండూరు వార్త మిర్రర్ ప్రతినిధి : చండూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 1.వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కల్లెట్ల చంద్రకళ మారయ్య సగర గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కల్లెట్ల చంద్రకళ మారయ్య సగర మాట్లాడుతూ తనకు కౌన్సిలర్ అభ్యర్థిగా ఒక్కసారి అవకాశం కల్పించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీవాసులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సంక్షేమ ఫలాలు అర్హులైన పేద ప్రజలకు అందిస్తానన్నారు. కాలనీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు


# న్యాయం ఏడుస్తోంది: సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టులో ఎన్నికల సంఘం (ఈసీఐ)పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) వోటర్ లిస్ట్‌పై సవాలు చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ సూర్యకాంత్ ముందు వాదనలు జరిగాయి. "న్యాయం తలుపుల వెనక ఏడుస్తోంది" అంటూ మమత గట్టిగా అరిచారు. తాను మాట్లాడేందు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని కోరగా సీజేఐ అంగీకరించారు. 15 నిమిషాల పాటు మాట్లాడే అవకాశం ఇచ్చారు. మమత తన వాదన మొదలు పెడుతూనే ఈసీఐపై మాటల దాడి చేశారు. ఆరు సార్లు లేఖలు రాశాను కానీ ఒక్క స్పందన రాలేదని, ఎక్కడా న్యాయం దొరకడం లేదని ఆరోపించారు. భాషా సమస్యలు, స్పెల్లింగ్ మిస్‌మ్యాచ్‌ల వల్ల మాత్రమే వోటర్లను తొలగించకూడదని వాదించారు. వివాహం తర్వాత ఇంటి పేరు మారిన మహిళల పేర్లను తొలగించారని తెలిపారు. ఆధార్‌ను ఆమోదించకపోవడం కోర్టు ఆదేశాల ఉల్లంఘన అని... ఇతర రాష్ట్రాల్లో డొమిసైల్, కుల సర్టిఫికెట్లు అంగీకరిస్తుంటే బెంగాల్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు 3 నెలల్లో ఎందుకు ఇంత హడావుడి? నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ఉంటే ఎందుకు బెంగాల్‌ను మాత్రమే ఎంచుకున్నారు? అని ప్రశ్నించారు. బూత్ లెవల్ ఆఫీసర్ల మరణాలకు ూ×=తో సంబంధం ఉందని, హార్వెస్టింగ్ సీజన్‌లో 100 మందికి పైగా మరణాలు, హాస్పిటలైజేషన్లు జరిగాయని, అసోంలో ఎందుకు ఇలాంటివి లేవని విమర్శించారు. బెంగాల్‌ను "బుల్డోజ్" చేస్తున్నారని, ప్రజల హక్కులను కాపాడాలని ధర్మాసనాన్ని కోరుతున్నానని అన్నారు. జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, వీఎం పంచోలి బెంచ్ మమతా పిటిషన్ జెన్యూన్ అని అంగీకరించింది. నోటీసులు పంపేటప్పుడు అధికారులు కాస్త సెన్సిబుల్‌గా ఉండాలని ఈసీకి సూచించింది. అమర్త్యా సేన్, జాయ్ గోస్వామి, టీఎంసీ ఎంపీ దీపక్ అధికారి వంటి ప్రముఖులకు నోటీసులు పంపడం గురించి ఆందోళన వ్యక్తం చేసింది. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు, మమత కోల్ కతాలోని జోగేశ్ చంద్ర చౌదరి కాలేజీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టులో సొంతంగా వాదనలు వినిపించడం ఇదే తొలిసారి.

## నేడు రవీంద్ర భారతిలో నూతన గౌడ సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు ఆత్మీయ సన్మానం

### ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నూతన ప్రజాప్రతినిధులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలి - రాపర్తి సురేష్ గౌడ్



ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ రవీంద్ర భారతి లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేన ఆధ్వర్యంలో తెలంగాణలో నూతనంగా గ్రామాలలో సర్పంచ్ గా ఉప సర్పంచ్ గా గెలుపొందిన గౌడ్స్ లకు ఆత్మీయ సన్మానోత్సవాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో గ్రామాలలో సర్పంచ్ గా, ఉపసర్పంచిగా గెలుపొందిన గౌడన్నలు ఈ ఆత్మీయ సన్మాన ఉత్సవ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమానికి మన రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, సినీ ప్రముఖులు ,మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పాల్గొంటారని తెలిపారు

## మిత్ర ద్రోహి' కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావ్ అన్న రాహుల్ గాంధీ..

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి, మాజీ కాంగ్రెస్ నేత రవ్‌నీత్ సింగ్ బిట్టు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్ ప్రాంగణంలో తనను 'దేశద్రోహి' అని సంబోధించిన రాహుల్, ఒక వీధి రౌడీలా ప్రవర్తించారని, తనపై భౌతిక దాడికి కూడా ప్రయత్నించారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘటనతో పార్లమెంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బుధవారం పార్లమెంట్ ప్రధాన ద్వారం నుంచి వెళ్తున్న సమయంలో సస్పెండైన ఎంపీలతో కలిసి ఉన్న రాహుల్ గాంధీ, తనను చూసి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని రవ్‌నీత్ సింగ్ బిట్టు తెలిపారు. "అదిగో దేశద్రోహి వెళ్తున్నాడు. అతని ముఖం చూడండి" అంటూ రాహుల్ గట్టిగా అరిచారని చెప్పారు. అంతటితో ఆగకుండా, "హలో సోదరా, నా దేశద్రోహి మిత్రమా. కంగారు పడకు, నువ్వు మళ్లీ కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావులే" అని తనతో అన్నారని బిట్టు వివరించారు. రాహుల్ వ్యాఖ్యలకు తాను తీవ్రంగా ప్రతిస్పందించానని బిట్టు తెలిపారు. "రాహుల్ ఇంకా ఏదో సంస్థానానికి యువరాజుననే అపోహలో ఉన్నట్టున్నారు. నేను ఆయనతో కరచాలనం చేస్తానని అనుకున్నారు. కానీ నేను, 'రాహుల్ జీ, మీరే ఈ దేశానికి శత్రువు. మీరు సైనికులకు వ్యతిరేకి, పార్లమెంటులో ఎప్పుడూ వారికి వ్యతిరేకంగానే మాట్లాడతారు' అని స్పష్టంగా చెప్పాను" అని బిట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తనపై భౌతిక దాడికి యత్నించారని బిట్టు ఆరోపించారు. "నేను కరచాలనం చేసేందుకు నిరాకరించగానే, రాహుల్ నాపైకి దూసుకొచ్చారు. వెంటనే కేసీ వేణుగోపాల్ అడ్డుకుని ఆయన్ను వెనక్కి తీసుకెళ్లారు. వేణుగోపాల్ గనుక అడ్డుకోకపోయి ఉంటే, రాహుల్ నాపై దాడి చేసేవారే. ఒకవేళ దాడి చేసి ఉంటే, నేను కూడా ఊరుకునేవాడిని కాదు" అని బిట్టు హెచ్చరించారు. వీధి రౌడీలు కూడా చేయని పనిని రాహుల్ చేశారని ఆయన మండిపడ్డారు. గాంధీ కుటుంబంపై, కాంగ్రెస్ పార్టీపై కూడా బిట్టు తీవ్ర విమర్శలు చేశారు. "సిక్కుల హంతకులైన గాంధీ కుటుంబ వారసుడితో ఒక సర్దార్ ఎప్పటికీ చేయి కలపడు. కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది సిక్కులను చంపింది. గురుద్వారాలను ధ్వంసం చేసింది. వారు ఎప్పటికీ మాకు శత్రువులే" అని అన్నారు. తన తాత, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని, అయితే ఆయన కీర్తిని చూసి గాంధీ కుటుంబం ఓర్వలేకపోయిందని ఆరోపించారు. పీవీ నరసింహారావు ప్రధాని అయ్యాక గాంధీ కుటుంబ పాలన అంతమైందని, పరిస్థితులు మారాయని గుర్తుచేశారు. ఒక పార్లమెంటేరియన్ అయి ఉండి ఇలాంటి పదజాలం వాడటం, దాడికి యత్నించడం రాహుల్ గాంధీకి తగదని బిట్టు హితవు పలికారు. "ప్రస్తుతం నేను ఉన్న బీజేపీలో ప్రధాని మోదీ, అమిత్ షా నాకు ఎంతో గౌరవం ఇస్తున్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలకు తావులేదు. ఈ ఘటన పార్లమెంట్ ఆవరణలో జరగడం వల్లే అసలు విషయం అందరికీ తెలిసింది" అని రవ్‌నీత్ సింగ్ బిట్టు వ్యాఖ్యానించారు.

## కేసీఆర్.. నువ్వెలా జాతిపిత అవుతావు?

తాము జాతిపిత అయితే కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్, కేటీఆర్ జన్‌వాడ ఫామ్‌హౌస్, హరీశ్‌రావు మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లతో పాటు వేల కోట్ల ఆస్తులను తెలంగాణ ప్రజలకు రాసిస్తారా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కనీసం చిన్న పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

### స్థానిక నేతపై విమర్శలు, అభివృద్ధి పనులకు శ్రీకారం

సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో రూ.200 కోట్లతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావును 'నమ్మకద్రోహి', 'నక్క జిత్తుల వ్యక్తి' అని అభివర్ణించారు. "జానారెడ్డి చెప్పులు, నీళ్లసీసాలు మోసిన భాస్కర్‌రావు, ఎమ్మెల్యేగా గెలిచాక ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పాదాల దగ్గర పెట్టాడు. అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటేస్తారా? గంగిరెద్దుల్లా ఓట్లు అడగడానికి వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. "పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. మేము లక్షలాది కార్డులిచ్చి సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా, రూ.500 బోనస్‌తో పాటు రుణమాఫీ చేశాం. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం" అని ప్రభుత్వ విజయాలను వివరించారు. ఓటు వేసే ముందు ఈ పథకాలన్నింటినీ గుర్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ శాఖ తన వద్దే ఉందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాలను అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



## అడ్వకేట్ స్వప్న మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి - సీనియర్ న్యాయవాది ఆలేటి యాదగిరి సాగర్

### న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

అడ్వకేట్ స్వప్న మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని,న్యాయవాద రక్షణ చట్టం లేకపోవడం ద్వారానే రాష్ట్రవ్యాప్తంగాదాడులు జరుగుతున్నాయని న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చెయ్యాలి అని సీనియర్ న్యాయవాది ఆలేటి యాదగిరి సాగర్ డిమాండ్ చేశారు.చేవెళ్ల కోర్టు లో అడ్వకేట్ గా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న పై వారి సోదరుడు ఆస్తి వివాదాలు విషయం లో అత్యంత కిరాతంగా దాడి చేసి ఆమే మరణానికి కారకులైన వారిని కఠినంగా, చట్ట పరముగా శిక్ష వేయాలివెంటనే తగు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు



## పదవుల కోసం పార్టీలు మారేవారికి ఓట్లు వేయకండి.! ప్రజల పక్షాన నడిచే వాళ్లకే కాదు ఓట్లు వేయండి..

### తెలంగాణ ఉద్యమకారుడు శెట్టి బాలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గుమ్మల సరిత మల్లేశం ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ఉద్యమకారుడు శెట్టి బాలయ్య మీడియాతో మాట్లాడుతూ పదవుల కోసం పార్టీలు మారే వారికి ఓట్లు వేయొద్దని తెలిపారు, నిత్యం మనతో నడిచే నాయకులు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గుమ్మల సరిత మల్లేశంకు ఓట్లు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ అభ్యర్థికి ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే వార్డు సమస్యల పైన అవగాహన లేక అభివృద్ధి చేసే ఉద్దేశమే లేక ఈ 28వ వార్డు అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సూచించిన ఈ 28వ వార్డు అభ్యర్థి గుమ్మల సరిత మల్లేశంకు ఓట్లు వేసి గెలిపించాలని తెలిపారు

## నేడు రవీంద్ర భారతిలో నూతన గౌడ సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు ఆత్మీయ సన్మానం

### ఆత్మీయ సన్మాన ఉత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలి - బద్దం ధనుంజయ్ గౌడ్



ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధిహైదరాబాద్ రవీంద్ర భారతి లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేన ఆధ్వర్యంలో తెలంగాణలో నూతనంగా గ్రామాలలో సర్పంచ్ గా ఉప సర్పంచ్ గా గెలుపొందిన గౌడ్స్ లకు ఆత్మీయ సన్మానోత్సవాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో గ్రామాలలో సర్పంచ్ గా, ఉపసర్పంచిగా గెలుపొందిన గౌడన్నలు ఈ ఆత్మీయ సన్మాన ఉత్సవ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమానికి మన రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పాల్గొంటారని తెలిపారు

## కృష్ణ దుర్గా ప్రసాద్ యాదవ్ ను సన్మానించిన - జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భారత చైతన్య యువజన పార్టీ తూర్పు గోదావరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియామకం అయిన వైభోయిన కృష్ణ దుర్గా ప్రసాద్ యాదవ్ ను అభినందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్ , ఉపాధ్యక్షులు వడ్లకొండ రమేష్ యాదవ్, కార్యదర్శి మేకల వెంకట్ యాదవ్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు .భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులను స్వీకరించాలని గొప్ప స్థాయిలో మంచి పేరు సంపాదించుకోవాలని తెలిపారు.



## సాయి మంచికంటి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల వారి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### సంస్థాన్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మాజీ ఎంపీపీ కీ,శే మంచి కంటి జనార్దన్ గుప్తా వారి జ్ఞాపకార్థం సాయి మంచికంటి మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల వారి ఆధ్వర్యంలో, యశోద హాస్పిటల్ డాక్టర్లచే నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి –లింగస్వామి బి.పి, షుగర్, (ఐ.సి.జి) కీళ్ల నొప్పులు లకు ఉచితంగా పరీక్షలు చేస్తారని తెలిపారు

# ఉపాధి హామీ..గ్రామాల్లో అభివృద్ధి బాట

### - గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు

కల్వకుర్తి ఊర్కొండ ఫిబ్రవరి 4 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండల ఊర్కొండపేట గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ఒక గొప్ప వరమని, ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఊర్కొండ పేట సర్పంచ్ అబ్దుల్ రషీద్,ఉప సర్పంచ్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ అబ్దుల్ రషీద్, ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ కూలీలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు పొంది, ఉపాధి హామీ పథకం ద్వారా లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి పనులతో పాటు కూలీలకు చేతినిండా పని లభిస్తుందని తెలిపారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ కూలీలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా కూలీలు తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి




ఇబ్రాహీం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కాలమ్మ, నాయకులు అమర చింతల శ్రీనివాసులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి వార్షికోత్సవ మహోత్సవానికి ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆహ్వానించిన లింగంపల్లి గ్రామ సర్పంచ్ శోభ పరమేశ్వర్

### సంగమేశ్వర స్వామి మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

### మహోత్సవానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకోవాలని సర్పంచ్ శోభ పరమేశ్వర్ విజ్ఞప్తి

నవాబ్ పేట్: వార్త మిర్రర్ ఫిబ్రవరి 04

లింగంపల్లి గ్రామంలో జరగనున్న సంగమేశ్వర స్వామి వారి వార్షికోత్సవ మహోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ శోభ పరమేశ్వర్ స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మహోత్సవానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకోవాలి అని కోరారు. గ్రామ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పంచాయతీ తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమానికి హాజరయ్యే ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా లింగంపల్లి గ్రామ



సర్పంచ్ శోభ పరమేశ్వర్ రెండో వార్డు సభ్యులు గౌండ్ల గౌతమి, శంకర్ గౌడ్, ప్రభాకర్, బాలరాజ్ స్వాములు పాల్గొని ఎమ్మెల్యే ను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.

## డాక్టర్ పడాల తిరుపతికి వృక్ష శాస్త్ర విభాగంలో రీసెర్చ్ సూపర్వైజర్ గా నియామకం

### - పీహెచ్డీ గైడ్ షిప్ పొందిన డాక్టర్ పడాల తిరుపతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 4

స్థానిక రాయికల్ పట్టణానికి చెందిన పడాల భీమయ్య– గంగవ్వల పెద్ద కుమారుడు రాయికల్ మండలం నుండి మొట్టమొదటిసారిగా డాక్టర్ పడాల తిరుపతి రీసెర్చ్ సూపర్వైజర్ గా పీహెచ్డీ చేసే విద్యార్థులకి పర్యవేక్షకుడిగా శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా అధీకృత ధ్రువ పత్రం అందుకున్నారు. శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో వృక్ష శాస్త్ర విభాగంలో 2025–2026 సంవత్సరంలో పీహెచ్డీ చేసే అభ్యర్థులకి పర్యవేక్షకులుగా నియామక పత్రాన్ని 2025 26 విద్యా సంవత్సరం నుండి నియామకమైనట్లు ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ పేర్కొన్నారు. డాక్టర్ పడాల తిరుపతి శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో పీహెచ్డీ చేసే విద్యార్థులకు పర్యవేక్షకునిగా ఉంటూ, పరిశోధనలు కొనసాగిస్తారని, యుజిసి నియమ నిబంధనల మేరకు శాతవాహన విశ్వ విద్యాలయ సంచాలకుల వారి ఆదేశానుసారం పీహెచ్డీ లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో పరిశోధన కేంద్రంలో విద్యార్థులు పరిశోధనలు కొనసాగిస్తారని, నాణ్యమైన, సమాజ హితమైన, పర్యావరణ హితమైన, ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో, నవ కల్పనలతో కూడిన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిశోధనలు కొనసాగించి, శాతవాహన విశ్వవిద్యాలయ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుక్కోవల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ పడాల తిరుపతి ఇప్పటికే అనేక పుస్తకాల రచయితగా, పరిశోధన పత్రాల సమర్పణలో, వివిధ జాతీయ అంతర్జాతీయ జర్నలిస్టులో పరిశోధన పత్రాలు ప్రచురించారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తెలుగు అకాడమీల్లో కూడా ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల పుస్తకాలలో రచయితగా ఉన్నారని, వృక్షశాస్త్ర విభాగ కీర్తిని ఇనుమడింపజేస్తారని అభిలాషించారు. పీహెచ్డీ సూపర్వైజర్ గా నియామకం కావడం పట్ల రాయికల్ గ్రామ ప్రజలు, చిన్ననాటి స్నేహితులు పారిపెల్లి శ్రవణ్ కుమార్, సుధాకర్, తీగుల్ల రామిరెడ్డి, బాల శ్రీనివాస్, వడ్లకొండ సుదర్శన్, సామల ఆనందరాజు, పల్లికొండ గంగాధర్, గరిపెల్లి శ్రీనివాస్, కడకుంట్ల జగదీశ్వర్, భోగ రాము, ఉపాధ్యాయ వర్గం




యువజన సంఘాలు పడాల తిరుపతికి బోధించిన ఉపాధ్యాయులు శ్రీ శ్రీపతి రాఘవులు రాయికల్ మండల విద్యాధికారి, గాజంగి రాజేశం, పొన్నం రమేష్ తో పాటుగా మిత్రులు ఎద్దండి రమేష్, కొల్లూరి రాజేందర్, వేల్పుల గంగరాజశీ, పురె శ్రీనివాస్, కుంభాల శ్రీనివాస్ కన్నవేణి మల్లారెడ్డి, గుట్ట సత్యనారాయణ, దాసరి రామస్వామి, కృష్ణ హరి, నరహరి మొదలైన ఉపాధ్యాయులు, రాయికల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతూ శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, రిజిస్టర్ ఆచార్య సతీష్ కుమార్, ఓ ఎస్ డి ప్రొఫెసర్ హరికాంత్, రీసెర్చ్ డైరెక్టర్ జాఫర్ జరీన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి పరిశోధన వ్యాప్తిలో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కలవకుంట రామకృష్ణ, టీజీ సీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, రీసెర్చ్ కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లారెడ్డి, రీసెర్చ్ మాజీ కన్వీనర్ డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి, రీసర్చ్ కమిటీ సభ్యులకు వృక్ష శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ తిరుక్కోవేల శ్రీనివాస్ కు, వృక్షశాస్త్ర విభాగ సహా ఆచార్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉన్నత స్థితికి కారణం తన తల్లిదండ్రులేనని, తనకోసం చేసిన కృషి, త్యాగాలు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు.

## ఎల్బీనగర్ లో పరోక్షంగా బిజెపికి మద్దతు పలుకుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి

### ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి విధానాల పట్ల టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ఫిర్యాదు చేసిన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ నేతలు

ఎల్బీనగర్ 4 ఫిబ్రవరి ఎల్. బి నగర్ నియోజకవర్గం పరిధిలోని జిహెచ్ఎంసి లింగోజి గూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వింత ప్రవర్తన పై టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఎల్. బి నగర్ కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఎల్. బి నగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి భైరమాల్ గూడ ఫ్లైఓవర్ పేరును ఇటీవలే అనారోగ్యంతో మరణించిన బిజెపి చంపాపేట డివిజన్ కార్పొరేటర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు క్రీ శే వంగ మధుసూదన్ రెడ్డి పేరును ఫ్లైఓవర్ కు పెట్టాలని జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతిపత్రం అందించి కౌన్సిల్లో తీర్మానం చేసిన సంఘటన ఎల్. బి నగర్ కాంగ్రెస్ పార్టీని ఆశ్చర్యానికి గురిచేసిందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ఎల్. బి నగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మనుగడ కష్టంగా ఉన్న నేపథ్యంలో మన పార్టీకి చెందిన కార్పొరేటర్ వ్యాఖ్యలు రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అంతరింపజేసి బిజెపి పార్టీ గెలుపుకు సహకరించేలా ఉన్నాయని స్పష్టం అవుతుందని వారు పీసీసీకి వివరించారు.కరోనా సమయంలో మరణించిన లింగోజిగూడ బిజెపి మాజీ కార్పొరేటర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత రమేష్ గౌడ్ అంతక్రియల్లో పాల్గొని అప్పుడు కూడా రమేష్ గౌడ్ కుమారుడిని ఏకగ్రీవంగా లింగోజి గూడ కార్పొరేటర్ గా చేస్తామని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి బిజెపి పార్టీకి వత్తాసు పలుకుతూ బహిరంగంగా ప్రకటించడం జరిగిందని మహేష్ గౌడు కు వివరించారు. ఎల్. బి నగర్



కాంగ్రెస్ పార్టీ లో బాధ్యత రహితంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పై పార్టీ పరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నగర ప్రయాణానికి క్లిష్టమైన ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి నిర్మించిన భైరమల్ గూడ ఫ్లై ఓవర్ కురాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేదా దివంగత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పేరు లేదా తెలంగాణ రాష్ట్ర మలిదశ అమరుడు శ్రీకాంత్ చారి పేర్లను నామకరణ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గంట శ్రవణ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరిగి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, శ్యామల్ రెడ్డి, విఠల్ రెడ్డి, మైనార్టీ నాయకులు జానీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెల్లలో మహిళల అభివృద్ధికి మరో ముందడుగు

కల్వకుర్తి జనవరి 4 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో రూ.10 లక్షల నిధులతో మంజూరైన నూతన మహిళా సమాఖ్య భవనానికి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ , విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్ రాములు, ఏఈ షబ్బీర్, ఉప సర్పంచ్ ఎముక రవి, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి

## ప్రముఖ న్యాయవాది ఉమా మహేష్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 4

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలనీ ప్రగతిశీల న్యాయ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ.... చేవెళ్ల న్యాయ స్థానంలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న ను కొందరు దుండగులు హత్య చేయటం బాధాకరమని అన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా న్యాయవాది కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం రాష్ట వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి రోజు ఎక్కడో ఒక చోట న్యాయవాదులపై భౌతిక దాడులు, హత్యలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని అన్నారు. త్వరలో పెద్ద ఎత్తున రాష్ట వ్యాప్తంగా న్యాయవాదులతో కలిసి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలనీ ఉద్యమం చేస్తామని తెలిపారు. వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలనీ కేంద్ర, రాష్ట ప్రభుత్వలను ప్రముఖ న్యాయవాది ఉమా మహేష్ డిమాండ్ చేశారు.

## అడ్వకేట్ స్వప్న మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**- న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి- అడ్వకేట్ సందుపట్ల రామ్ సాగర్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

అడ్వకేట్ స్వప్న మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, న్యాయవాద రక్షణ చట్టం లేకపోవడం ద్వారానే రాష్ట్రవ్యాప్తంగాదాడులు జరుగుతున్నాయని న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చెయ్యాలి అని హైకోర్టు న్యాయవాది సందుపట్ల రామ్ సాగర్ డిమాండ్ చేశారు.చేవెళ్ల కోర్టు లో అడ్వకేట్ గా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న పై వారి సోదరుడు ఆస్తి వివాదాలు విషయం లో అత్యంత కిరాతంగా దాడి చేసి ఆమే మరణానికి కారకులైన వారిని కఠినంగా, చట్ట పరముగా శిక్ష వేయాలివెంటనే తగు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు



## దేవరకొండ 17వ వార్డులో విస్తృతంగా ప్రచారం

## 17వ వార్డు అభ్యర్థి యేకుల కరుణాకర్ ఇంటింటా ప్రచారం

దేవరకొండ ఫిబ్రవరి 04 వార్త మిర్రర్::దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యేకుల కరుణాకర్ (వైయస్) కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో విస్తృతంగా ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఇంటింటా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలుపుతూ రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని 17వ వార్డు ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తానని వారు తెలిపారు. ఈ ప్రచారంలో వారితోపాటు కాంగ్రెస్ నాయకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసేవకై. ఎల్లప్పుడూ సిద్ధం

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

ఆమనగల్ వార్త మిర్రర్ ఫిబ్రవరి 4 :

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీలో 5వ వార్డు అభ్యర్థి పాపిశెట్టి రాము ప్రచారంలో పాల్గొనడం జరిగింది సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు అభివృద్ధికి నోచుకోలేదు ఇక్కడేసిన గొంగడి అక్కడే అభివృద్ధిలో వెనుకబడి ఉంది కొన్ని కాలనీలో సీసీ రోడ్లు లేవు డిగ్రీ కాలేజ్ లేదు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలు ఉన్నాయి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాను అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సర్వమత సహనంతోనే సమాజ శాంతి

## ఓయూ ఆర్ట్స్ కళాశాల శాంతి సదస్సుకు హాజరైన వివిధ మతాల పెద్దలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 4...సర్వమత ప్రజల సహనంతోనే సమాజంలో శాంతి స్థాపన సాధ్యమవుతుందని వివిధ మతాల పెద్దలు పేర్కొన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల లో ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ తో పాటు సోషియాలజీ డిపార్ట్ మెంట్ సంయుక్తంగా " పీస్, రికన్సలియేషన్ అండ్ సోషల్ హార్మోని" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల సదస్సు ముగిసింది. బుధవారం విధ మతాల ప్రతినిధులతో కూడిన సదస్సుకు సోషియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ పరందాములు అధ్యక్షత వహించారు. హిందూ మతం నుంచి నారాయణపేట శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ్య శ్రీ డాక్టర్ స్వామి శాంతానంద పురోహిత్,ఇస్లాం మతం నుంచి అబ్దుల్ మజీద్ సాహెబ్ , వెస్లీ చర్చ్ సికింద్రాబాద్ రెవరెండ్ విల్సన్, బుద్ధిస్ట్ మాంక్ బిక్కు బుధ పాల, బ్రహ్మకుమారిస్ ప్రతినిధి డాక్టర్ శ్రీలత లు ప్రసంగించారు. హింసను ఏ ఒక్క మతం కూడా ప్రోత్సహించదని మత పెద్దలు చెప్పారు. మతాలకు సంబంధించిన విలువలు, నైతికత, క్రమశిక్షణ సూత్రాలు పాటించినప్పుడు ప్రజలు సంతోషాలతో జీవిస్తారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సోషల్ ఇన్స్ ట్యూట్ పీస్ హెడ్ డాక్టర్ డెంజిల్ ఫెర్నాండేజ్ , ఓయూ సోషియాలజీ హెడ్ ప్రొఫెసర్ పి విష్ణు దేవ్, ఓయూ సోషియాలజీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ రామ్ షెఫర్డ్ భీనవేణి, డాక్టర్ కొండా నాగేశ్వరరావు, డాక్టర్ మాలిక్, ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ తలారి సత్యం, విశ్వహిందూ పరిషత్ సంఘటన సహ మంత్రి పగుడాకుల బాలస్వామి, సీనియర్ జర్నలిస్ట్ చిలుకూరి అఖిలేష్, సామాజిక ఉద్యమకారుడు దునుకు వేలాద్రి,ఓయూ సోషియాలజీ రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ కత్తెరసాల శ్రీనివాస్, రీసెర్చ్ స్కాలర్స్, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపాలిటిలో కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

**పట్టణంలోని 2వ వార్డులో ఎన్నికల ప్రచారం**

**దేవరకొండ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం**

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





దేవరకొండ ఫిబ్రవరి 04 వార్త మిర్రర్ దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 02వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అంకురి శివ ప్రసాద్ గారికి మద్దతుగా ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఎన్నికల నమూనా బ్యాలెట్ లో సీరియల్ నెంబర్ 01 పై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో అంకురి శివ ప్రసాద్ ను గెలిపించాలని 2వ వార్డు ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, పారదర్శక పాలనను అందిస్తోంది మన కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడమే మా విజయానికి నిదర్శనం. దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్ల రూపాయల నిధులను వెచ్చించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని,గత పాలకులు అభివృద్ధి విషయంలో మొద్దు నిద్ర పోయారని విమర్శించారు.పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి సొంతింటి కళ నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, జీరో వడ్డీ రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం, సన్న వడ్ల బోనస్, రైతు రుణమాఫీ, 5 లక్షల ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపుదల, రైతు భరోసా మరియు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం విషయంలో విఫలం అయ్యారని మళ్లీ ఎ మొహం పెట్టుకొని ఎన్నికలు వచ్చినప్పుడు ఓట్లను అడుగుతున్నారని విమర్శించారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ప్రచారంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ సడెన్ డెసిషన్.. ఆ రోజున బ్యాంకులకు సెలవు రద్దు.. కారణం ఏంటంటే..?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 31న బ్యాంకులను తెరిచి ఉంచాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వ సూచనతో ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న క్రమంలో బ్యాంకులు ఓపెన్ చేసి ఉండనున్నాయి. ఆర్బీఐ సడెన్ డెసిషన్.. ఆ రోజున బ్యాంకులకు సెలవు రద్దు.. కారణం ఏంటంటే..?బ్యాంకింగ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. జనవరి 27న దేశవ్యాప్తంగా బ్యాంకులన్నీ మూతపడనున్నాయి. బ్యాంకు సంఘాలు మంగళవారం బంద్ చేపడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఈ బంద్ జరగనుంది. వారానికి ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలంటూ బ్యాంకు ఉద్యోగులు రేపు విధులు బహిష్కరించి నిరసన చేపట్టనున్నాయి.పబ్లిక్ హాలీడేస్‌తో పాటు రెండో, నాలుగు శనివారాలు, ఆదివారాల్లో దేశంలోని బ్యాంకులన్నీ మూసివేసి ఉంటాయనే విషయం తెలిసిందే. ఆర్బీఐ ముందుగానే రాష్ట్రాల్లోని స్థానిక పండుగలను పరిగణలోకి తీసుకుని బ్యాంకులకు సెలవులు ప్రకటిస్తూ ఉంటుంది. దీంతో వేర్వేరు రాష్ట్రాల్లో బ్యాంకుల సెలవులు వేరుగా ఉంటాయి. ఇక పబ్లిక్ హాలీడేస్ అన్ని రాష్ట్రాల్లో ఒకేలా ఉంటాయి. పరిస్థితిని బట్టి బ్యాంక్ సెలవుల్లో ఆర్బీఐ మధ్యలో మార్పులు చేయవచ్చు. తాజాగా ఆర్బీఐ బ్యాంకు సెలవుల్లో పలు మార్పులు చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ సూచనలో బ్యాంకు సెలవుల్లో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా బ్యాంకు సెలవుల్లో చోటుచేసుకున్న మార్పులేంటి..? ఎందుకు మార్పులు చేయాల్సి వచ్చింది..? అనే ఈ వివరాలు ఒకసారి చూద్దాం.ఆ రోజున బ్యాంక్‌లకు సెలవు రద్దుమార్చి 31న దేశవ్యాప్తంగా బ్యాంకులన్నీ పనిచేయనున్నాయి. ఆ రోజున మహావీర్ జయంతి ఉండటంతో గతంలో జారీ చేసిన హాలీడేస్ లిస్ట్ ప్రకారం బ్యాంకులకు ఆర్బీఐ సెలవు ప్రకటించింది. అయితే ఇప్పుడు ఆ సెలవును రద్దు చేసిన ఆర్బీఐ.. ఆ రోజున బ్యాంకులు యధావిధిగా పనిచేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆర్బీఐ సెలవుల క్యాలెండర్ ప్రకారం మార్చిలో మహావీర్ జయంతితో సహా మొత్తం 11 బ్యాంక్ సెలవులు ఉన్నాయి. అయితే ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం 2026-27 ప్రారంభం కానున్న క్రమంలో ప్రభుత్వ రసీదులు, చెల్లింపు లావాదేవీలను నిర్వహించే బ్యాంక్ శాఖలను మార్చి 31న తెరిచి ఉంచాలని ఆర్బీఐని కేంద్రం కోరింది. దీంతో కేంద్ర ప్రభుత్వ అభ్యర్థనతో మార్చి 31న దేశంలోని బ్యాంకులన్నీ తెరిచి ఉంచాలని ఆర్బీఐ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే ప్రభుత్వ రసీదులు, చెల్లింపులకు సంబంధించి ప్రతీ ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో నమోదు కావాలని అధికారులను కేంద్రం ఆదేశించింది. దీంతో ప్రభుత్వ వ్యాపారంతో అనుసంధానించబడ్డ శాఖలు మార్చి 31న ఎప్పటిలాగే కార్యకలాపాలు నిర్వహించనున్నాయి. కానీ కస్టమర్లు బ్రాంచ్‌ను సందర్శించేముందు ఒకసారి సిబ్బందితో ధృవీకరించుకుంటే మంచిది.మార్చిలో బ్యాంక్ సెలవులు ఇవే..ఆర్బీఐ సెలవుల జాబితా ప్రకారం మార్చిలో 10 రోజులు బ్యాంకులు పనిచేయవు. మార్చి 2న హోలికా దహన్, మార్చి 3న హోలీ, మార్చి4న హోలీ రెండో రోజు, మార్చి 19న ఉగాది, మార్చి 20న రంజాన్, మార్చి 26న శ్రీరామనవమి, మార్చి 27న శ్రీరామ దావిన్ సందర్భంగా బ్యాంకులు మూతపడనున్నాయి.ఫిబ్రవరిలో సెలవులు ఫిబ్రవరి 18న లోసర్ సందర్భంగా సిక్కింలో బ్యాంకులు పనిచేయవు. ఇక ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మహారాష్ట్రలో బ్యాంకులకు సెలవు. ఇక ఫిబ్రవరి 20న మిజోరాం, అరుణాచల్‌ప్రదేశ్‌లో బ్యాంకులను మూసివేయనున్నారు.

# బంగారం ధరలపై షాకింగ్ న్యూస్.. మళ్లీ పెరిగిన ధరలు.. ఇప్పుడు తులం ఎంతంటే..?




బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. మొన్నటివరకు ధరలు కుప్పకూలగా.. ఇప్పుడు మళ్లీ ఆల్ టైం రికార్డ్ దిశగా దూసుకెళ్తున్నాయి. రోజురోజుకి ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. దీంతో పసిడి కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది బ్యాడ్‌న్యూస్‌గా నిలిచింది. గురువారం ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. డాలర్ బలపడటం, భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్ క్రమంలో గోల్డ్, సిల్వర్ ధరల్లో పెరుగుదల నమోదవుతోంది. గత కొద్ది రోజులుగా పడిసి ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రకటన తర్వాత బంగారం ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. బుధవారం బంగారం ధరలు రూ.7 వేల మేర పెరగ్గా.. వెండి ధరలు రూ.20 వేల మేర పెరిగాయి. ఈ క్రమంలో గురువారం మరోసారి స్వల్పంగా గోల్డ్ ధరలు పెరిగాయి. ఈ పెరుగుదల అనంతరం దేశంలోని వివిధ నగరాల్లో బంగారంతో పాటు వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం.ప్రాంతాల వారీగా బంగారం ధరలు..-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,59,450గా ప్రస్తుతం కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,59,440 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,46,160గా ఉంది. బుధవారం దీని ధర రూ.1,46,150 వద్ద స్థిరపడింది.-ఇక విజయవాడ, విశాఖపట్నంలో చూస్తే 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,59,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,46,160గా ఉంది.-చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ బంగారం ధర రూ.1,62,570 వద్ద కొనసాగుతోంది. నిన్న ఇది రూ.1,62,560గా ఉంది. అటు 22 క్యారెట్ ధర రూ.1,49,010గా ఉండగా.. బుధవారం రూ.1,49,000 వద్ద స్థిరపడింది.-బెంగళూరులో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,59,450 వద్ద కొనసాగుతోండగా.. బుధవారం రూ.1,59,440గా ఉంది. 22 క్యారెట్ల రేటు రూ.1,46,160గా కొనసాగుతోండగా.. నిన్న రూ.1,46,150 వద్ద స్థిరపడింది..-ఢిల్లీలో 24 క్యారెట్ల ధర రూ.1,59,600గా కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,46,310గా ఉంది.వెండి ధరలు ఇలా..-హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.3,20,100 వద్ద కొనసాగుతోండగా.. నిన్న రూ.3.20 లక్షలుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి.-ఇక చెన్నైలో కేజీ సిల్వర్ ధర రూ.3,20,100 వద్ద కొనసాగుతోండగా.. బుధవారం రూ.3.20 లక్షల వద్ద స్థిరపడింది.-ఢిల్లీలో కేజీ సిల్వర్ ధర రూ.3,20,100గా ఉండగా..